
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 09, మే 2024 పేజీలు - 8

# ప్లాట్లను కబ్జా చేస్తున్నారు

## - వల్దాస్ రాజ్ కాళభైరవ



భువనగిరి, మేజర్‌న్యూస్ : మండల పరిదిలోని బిఎన్ తిమ్మాపురం గ్రామము బస్వాపురం ప్రాజెక్ట్‌లో ముంపునకు గురౌతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం భువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 107 సర్వే నెంబర్‌లో ప్లాట్లు చేసి భూ నిర్వాసితులకు ఇవ్వగా మిగిలిన ప్లాట్లను హద్దులు వేసి ఉంచగా ,కొంత మంది అట్టి ప్లాట్లను కబ్జా చేస్తున్నారని వల్దాస్ రాజ్ కాళ భైరవ ఆద్వర్యంలో స్దానిక ఎంఆర్‌ఓకు వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా మాటలాడుతు అట్టి ప్లాట్లను కబ్జా చేస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో పిన్నం గణేష్,నూనె బాలు,గండయ్య తదితరులు పాల్గోన్నారు.



# బూరకు... ఎదురీత...?

## - కలిసిరాని కమలం నేతలు - ప్రచారంలో తగ్గిన జోష్

## - బూర తీరుపై కార్యకర్తల నిరుత్సాహం - అభ్యర్థి ఒంటెద్దు పోకడలపై ముఖ్యనేతల నిరసన - గెలుపు పై తగ్గిన ధీమా

**భువనగిరి పార్లమెంట్ కమలం అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ప్రచారానికి కమలం నేతలు కలిసి రావడం లేదని తెలుస్తుంది. అభ్యర్థి ఒంటెద్దు పోకడలు నచ్చక ముఖ్యనేతలు ఆసక్తి చూపడం లేదని ప్రచారానికి పలువురు నేతలు దూరంగా ఉండడంతో బూర జోష్ తగ్గినట్లు కనిపిస్తుంది. భువనగిరి లోక్‌సభ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు ప్రచారానికి దూరంగా ఉండడంతో బూరకు ఎదురీత తప్పడం లేదదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.**

ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో

కేంద్ర ప్రభుత్వ పథకాలు గడప గడపకు తీసుకువెళ్లి ఓట్లను రాబట్టాలనే ప్రయత్నంలో వెనుకబడ్డారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. బిఆర్ఎస్ ఎంపీగా ఉన్నప్పుడు భువనగిరి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో పాటు ఏ ఒక్క అభివృద్ధి పనులు అధికార పార్టీలో ఉండి కూడా చేయలేదు. బిఆర్ఎస్ నుండి బిజేపిలో చేరినప్పటికీ కమలం ప్రజాప్రతినిధులు కార్యకర్తలు బూర నర్సయ్య గౌడ్ ఒంటెద్దు పోకడలు నచ్చక ప్రస్తుత ప్రచారానికి దూరంగా ఉన్నట్లు తెలుస్తుంది. ఆయన సామాజిక వర్గానికి చెందిన గౌడ కులస్థులు కూడా వర్గాలుగా చీలిపోయి బూరకు మద్ధతు తెలుపడం లేదన్న ప్రచారం జరుగుతుంది. భువనగిరి నియోజకవర్గం పై కమలనాథులు గెలుస్తామనే ధీమాతో ఉండి ప్రస్తుతం ప్రచారాలకు దూరంగా ఉండటం విడ్డూరంగా ఉంది. భువనగిరి పార్లమెంట్ పెద్దగా కమలనాథులకు పట్టు లేకపోయినప్పటికీ కేంద్ర నాయకత్వం గెలుపొంది తీరుతామనే లక్ష్యంతో మొక్కుబడిగా ప్రచార సభలు నిర్వహించారు. గడప గడపకు ప్రచారం నిర్వహించి ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు స్థానిక, పాత బీజేపి నేతలు కలిసి రావడం లేదని తెలుస్తుంది. భువనగిరి పార్లమెంట్ పరిధిలో బిఆర్ఎస్ బీసీ అభ్యర్థి క్యామ మల్లేష్, కమలం అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌లు ఇద్దరు బీసీ వర్గానికి చెందిన వారే కావడంతో కులాల వారిగా విడిపోయారు. దీంతో ఇద్దరి మధ్యన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డిలు సర్వశక్తులు వడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇద్దరు బీసీ నేతల మధ్యన ఏలాగైనా తమ అభ్యర్థిని గెలిపించుకుని తీరుతామనే లక్ష్యంతో కోమటిరెడ్డి బ్రదర్స్ భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజాప్రతినిధులను, ఎమ్మెల్యేలను కార్యకర్తలను కలుపుకొని గెలుపుకోసం కృషి చేస్తున్నారు. ఇటు బిఆర్ఎస్, బిజేపి నేతలు ఇద్దరు ప్రచారం చేయడంలో వెనుకబడి ఉండి గడప గడపకు వెళ్లలేకపోతున్నారు. బూర నర్సయ్య గౌడ్ ఒంటరి పోరాటం చేస్తున్నప్పటికీ పెద్దగా ప్రయోజనం కనిపించడం లేదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ స్థానాన్ని తిరిగి దక్కించుకోవాలనే లక్ష్యంతో నేతలంతా కలిసికట్టుగా పనిచేస్తున్నారు. కమలం నేత బూరకు బీసీ నేతలు, బీజేపి కార్యకర్తలు ఏ మేర మద్ధతు తెలిపి గెలిపిస్తారో వేచి చూడాల్సిందే...!

# కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతం తో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన. బుధవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం. 13,82,158.



# నకిలీ కంపెనీల వలలో అమాయకులు

## - డబుల్ ధమాకా స్కీమ్‌తో పరేషాన్ - డబుల్ బాధితులు ఫిర్యాదు ఎందుకు చేయడం లేదు..?

## - ఈజీమనీ కోసం వెళ్లి సర్వం కోల్పోతున్న వైనం

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ఆన్‌లైన్ కేటు గాళ్లు క్రియేట్ చేస్తున్న నకిలీ కంపెనీల వలలో అమాయకులు బలవుతున్నారు. ఈజీ మనీ కోసం ఆశపడి జల్సాల కోసం అలవాటుపడ్డ వ్యక్తులు నకిలీ కంపెనీ కేటు గాలతో అసోసియేట్ అయి అమాయక ప్రజలే టార్గెట్గా తమ దందాను షురూ చేస్తున్నారు. గౌతమ్ ఈగల్స్ పేరుతో డబుల్ ధమాకా స్కీమ్‌లో గత సంవత్సరం మర్రిగూడ మండల వ్యాప్తంగా చాలా మంది వ్యక్తులు పెట్టుబడులు పెట్టి లాభా లు వస్తున్నాయని అమాయక ప్రజలచే పెట్టుబడులు పెట్టించారు. కొంతకాలం తర్వాత అది నకిలీ కంపెనీ అని అప్పటి జిల్లా ఎస్పీ అపూర్వరావు నకిలీ కేటుగాల ను అరెస్టు చేసి బాధితులను మర్రిగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని సూచించారు. తదనంతరం



మర్రిగూడ పోలీస్ స్టేషన్‌కి డబుల్ బాధితులు అప్పుడు క్యూ కట్టిన పరిస్థితి. మండలంలో ఇంకా డబుల్ ధమాకా బాధితులు ఫిర్యాదు చేయడానికి వెనకంజ వేస్తున్నట్లు సమాచారం. మోసపోయిన బాధితులు ఎందుకు ఫిర్యాదు చేయడం లేదన్న ప్రశ్నలున్నాయి. నకిలీ కంపెనీ మాయాజాలం నమ్మకం ముసుగులో జరుగుతున్న మోసమని ప్రజలకు తెలియక కేటుగాళ్ల వలలో పడుతున్నారు. ఈ రకంగా ఈజీమనీ కోసం ఆశపడి డబుల్ ధమాకాలో లక్షకు రెండు నెలల్లో రెండు లక్షల రూపాయలు వస్తాయని సర్వం కోల్పోతున్న బాధితులు మండలంలో ఎందరో. ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన సంస్థల్లో మాత్రమే పెట్టుబడులు పెట్టాలని నకిలీ కంపెనీలతో తస్మాత్ జాగ్రత్త అని మేధావి వర్గం హెచ్చరిస్తోంది.

సూర్య



# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడీస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ : పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందిపుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ - బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు. భవిష్యత్తు చీకటిగా మారుతుంది. మనిషి సంఘ జీవితాన్ని నియంత్రించటానికి రాజ్యం ఏర్పడింది. అది ఏది చెయ్యాలి, ఏది చేయకూడదో చెబుతుంది. అది ఎక్కువ మందిని బాధపెట్టే స్థితికి వస్తుంది.

# జీఎస్టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలువుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింవు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు.

దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. జీఎస్టీ వ్యవసాయ రంగాన్ని కూడా విడిచిపెట్టలేదు. గతంలో అన్ని రకాల ఎరువుల మీద వ్యాట్ 5శాతం మాత్రమే ఉండేది. వస్తుసేవల పన్నులు అమలు అయితే అదనంగా 7శాతం పన్ను పెరుగుతుంది. అదే స్థాయిలో ఎరువుల ధరలు కూడా పెరుగుతాయి. క్రిమి సంహారక మందుల మీద 18శాతానికి పన్నులు పెరుగుతాయి. గోరుచుట్టుపై రోకటిపోటులాగా ఇప్పుడు జీఎస్టీ పన్నుల వలన రైతు నెత్తిన అప్పులు పెరుగుతాయి. ప్రజలెవ్వరూ కోరకుండా పన్నుల విధానాలలో పాలకులు మార్పులు ఎందుకు చేస్తున్నారు? అసలు దేశమంతా ఒకే పన్ను పద్ధతి పాటించాలని ఎవరు బలవంత పెట్టారు? కేంద్ర పాలకులు కార్పొరేట్ శక్తుల పంచన చేరారు. ముందు రిటైల్ రంగంలో సంస్కరణలు చేశారు. వాల్‌మార్ట్ లాంటి సంస్థలకు స్వదేశీ గుత్త సంస్థలకు తలువులు తెరిచారు.

కార్పొరేట్ పంజరంలో చిక్కిన అధికార పార్టీ చిలుకలు ఒకే దేశం ఒకే పన్ను ఉండాలనే చిలుక పలుకులు పలికారు. ప్రజలకు లాభం జరుగుతుందని ప్రచారం చేశారు. ఏకాభిప్రాయ సాధన పేరుతో అనేక ప్రయత్నాలు చేసి, పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ ద్వారా ఒకే పన్ను ఆమోదింపజేసుకున్నారు. ఫెడరల్ వ్యవస్థపై వేటు వేశారు. గతంలో పన్నుల వ్యవస్థ కేంద్రం చేతిలో ఉండాలా రాష్ట్రం చేతిలో ఉండాలా అని రాజ్యాంగ నిర్మాతలు చర్చించి ప్రత్యక్ష పన్నులు కేంద్రం, పరోక్ష పన్నులు రాష్ట్రాలకు హక్కు భుక్తం చేశారు. ఒకే పన్ను విధానం రావడంలో కేంద్రం ముందు రాష్ట్రాలు సాగిలపడే పరిస్థితి వచ్చింది. వస్తుసేవల పన్నును నిర్ణయించడానికి జీఎస్టీ కౌన్సిల్ ఏర్పడింది. గతంలో పరోక్ష ప్రత్యక్ష పన్నుల వసూలు ఉండేది. ఇప్పుడు మొత్తం పన్నులను మూడు కేటగిరీలుగా విభజించి పన్నులు వేయాలని నిర్ణయించారు. జీఎస్టీ సమావేశానికి హాజరైన రాష్ట్ర మంత్రి తారక రామారావు కొత్తచట్టం వలన రూ. 11వేల కోట్ల భారం తెలంగాణపై పడుతుందని తెలిపారు. ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే ఇన్ని భారాలు పడితే దేశ ప్రజలపై ఎంత భారం పడుతుందో తలుచుకుంటేనే కడుపు తరుక్కుపోతోంది. ముందూ వెనకా ఆలోచించకుండానే టీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రం అడిగిందే తడవుగా జీఎస్టీని ఆమోదించిన ఫలితంగా ప్రజలపై పెద్ద ఎత్తున భారాలు పడుతున్నాయి. వస్తుసేవల పన్ను విధానంలో మార్పులు జరగాలంటే కేంద్రానికి ఇష్టం లేకుండా ఏదీ జరగదు. కౌన్సిల్‌లో 75శాతం మంది ఆమోదిస్తేనే అమలు జరుగుతుంది. కానీ మొత్తం రాష్ట్రాల ఓటు విలువ 66.6శాతం మాత్రమే. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం చేతిలో ఉన్న హక్కును పోగొట్టుకొని, బీడీ పరిశ్రమకు మిషన్ భగీరథకు పన్ను మినహాయించాలని కోరడం అత్యంత విచారకరం. జీఎస్టీ అమలు కాకముందే రాష్ట్రాల మీద కేంద్రం పెత్తనం పెరిగింది. భవిష్యత్‌లో ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేశామని బీజేపీ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ వాస్తవాలు ఏమిటో బయటపెట్టారు. చేతులు కాలాక ఆకులు పట్టుకుంటే ఏంలాభం?

జీఎస్టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

# బతకాలంటే యుద్ధం చేయాలా ?

త్రిపురారం, మేజర్‌న్యూస్ : ఏలికలకు రైతులు అక్కరలేదేమో...! కానీ ఈ దేశానికి రైతులు కావాలి... భూమిని బువ్వగా మార్చి ప్రజల ఆకలి తీర్చడానికి ఈ దేశానికి రైతులు కావాలి. అందుకు వారికి భూమి కావాలి... సాగుకు సాయం కావాలి. నెత్తురు చెమటగా చేసి, సత్తువ ధారపోసి మన్నును అన్నంగావించే వ్యవసాయం వారికి ఫలసాయం కావాలి.... మన ఏలికలకు రైతులు అక్కరలేదు కానీ, రైతుకు ఆధారమైన భూమి కావాలి. భూమి మీద గాలి, నీరు, మట్టితో పాటు భూమి తన గర్భంలో దాచుకున్న అనంతమైన సంపద కావాలి. ఎవరి కోసం..? ప్రజల కోసమే అనుకుంటే పొరబాటు..! కంపెనీల కోసం... కంపెనీల యజమానుల కోసం..!! ఎందుకంటే వారి సేవకే ఈ ప్రభుత్వాలు. ఇవి పైకి ప్రజలెన్నుకున్న ప్రభుత్వాలుగానే కనిపిస్తాయి. కానీ ఇవి కార్పొరేట్లు కోరుకున్న ప్రభుత్వాలు. వీరు తలచుకుంటే అమెరికాలో నిలువెల్లా టెంపరితనం నిండిన ట్రంప్‌నైనా అధ్యక్షుడిని చేయగలరు, ఇండియాలో గుజరాత్‌ను రక్తసిక్తం చేసిన మోడీనైనా ప్రధానిని చేయగలరు. కానీ అక్కడ ట్రంపైనా, ఇక్కడ మోడీ అయినా సేవలు చేయవలసింది ఈ కార్పొరేట్ కంపెనీలకే... వారి కృూఎషి మొత్తం ప్రకృూఎతి సంపదను, మానవ శ్రమను కొల్లగొట్టి వీరికి కట్టబెట్టడానికే. ఇప్పుడు ప్రపంచమంతటా జరుగుతున్న ఈ తతంగమే దేశంలోనూ జరుగుతున్నది. మన రాష్ట్రంలోనే కాదు దేశమంతటా రైతుల్లో చెలరేగుతున్న అసంతృూఎప్తి జ్వాలలన్నీ దీనికి సూచికలే..!

దిక్కుతోచక రైతులు పంటలను తగుల బెట్టుకోవడం, మార్కెట్ యార్డుల వద్ద ధర్నాలు చేయడం మాత్రమే చూసిన దేశానికి తొలిసారిగా 'సమ్మె' సెగను చూపించారు మహారాష్ట్ర రైతులు. లక్షలాది లీటర్ల పాలను బజారులో పారించి, టన్నుల కొద్ది కూరగాయలను వీధుల్లో కుమ్మరించి, వేలాది గేదెలతో రహదారులను దిగ్బంధనం చేసి ప్రభుత్వానికి దిమ్మతిరిగేలా చేశారు మధ్యప్రదేశ్ రైతులు. వీళ్లేం చేస్తారులే అన్న అధికారుల అలసత్వానికి, ప్రభుత్వ అహంకారానికి తిరుగుబాటు రుచి చూపించారు తెలంగాణ రైతులు. వీరందరికంటే ముందు మోడీ స్వరాష్ట్రంలోనే ఈ పోరాటాలకు శ్రీకారం చుట్టారు గుజరాత్ రైతులు. దేశం నడిబొడ్డున మన ప్రభుత్వాల చేతకాని తనాన్ని ఎలుగెత్తి చాటారు తమిళ రైతులు. కానీ మన ప్రభుత్వాలేం చేస్తున్నాయి. ఆవేదన ఆవుకోలేక సమ్మెకు దిగిన రైతును నిర్ధాక్షిణ్యంగా నిర్బంధించింది మహారాష్ట్ర ప్రభుత్వం. గుండె మంటను తట్టుకోలేక రోడ్డెక్కిన రైతుకు "తూపాకీ గుండ్ల"తో సమాధానం చెప్పింది మధ్యప్రదేశ్ ప్రభుత్వం. కడువు మండి కండ్లు తెరిపించే ప్రయత్నం చేసిన రైతుకు సంకెళ్ళు వేసింది తెలంగాణ ప్రభుత్వం. ఇంతకీ వీరు చేసిన నేరమేమిటి..? ప్రభుత్వాలే ప్రకటించిన ఉచిత విద్యుత్, సాగునీరు కావాలన్నారు. రుణమాఫీని గుర్తుచేసారు. పాల ధరను పెంచమన్నారు. చేసిన కష్టానికి, పెట్టిన పెట్టుబడికి తగిన ధర అడిగారు. ప్రజాస్వామ్యంలో వారికి ఆ మాత్రం హక్కులేదా..? కాళ్ళకింద నేల కరిగిపోతుంటే, రెక్కల కష్టం నక్కల పాలవుతుంటే రైతులేం చేయాలి పోరాడటం తప్ప...!

నేటికీ మనది వ్యవసాయ దేశం. 70శాతం మంది ప్రజలు వ్యవసాయం మీదే ఆధారపడి జీవిస్తున్నారు. ఆ ప్రజలనే పట్టించుకోని ఈ ప్రభుత్వాలనేమనాలి. గతంలో రైతులకు చేతల్లో ఏమీ చేయకపోయినా కనీసం మాటల్లోనైనా రైతే దేశానికి వెన్నెముక అనీ, జై జవాన్.. జైకిసాన్.. అని నినదించేవారు ఏలికలు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వంలో ఆ మాత్రం ప్రస్తావన కూడా కనిపించకపోవడం ఈ ప్రభుత్వ వైఖరిని చెప్పకనే చెవుతోంది. అధికారంలోకి రాకముందు మేనిఫెస్టోల్లో తప్ప అధికారంలోకొచ్చాక రైతుల ఊసే మరిచిపోయారు. రైతులకు రుణమాఫీ అన్నారు. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ అప్పునపడ్డ రైతులెందరూ, రుణ విముక్తి కలిగించింది ఎందరికీ..? ప్రపంచంలోనే అత్యధిక ఉత్పత్తి చేసే మన మిర్చి రైతుల హాహాకారాలను ఎవరు పట్టించుకున్నారు...? వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్న కార్పొరేట్ కంపెనీలకు, భూస్వాములకు, వాణిజ్య బ్యాంకుల ద్వారా వేల కోట్ల పంట రుణాలనిచ్చిన ఈ ప్రభుత్వాలు పేద రైతులను మాత్రం ప్రయివేటు రుణాల బారిన పడేసి ఆత్మహత్యల పాలు చేశాయి. దేశంలో 70శాతం ప్రజల జీవన్మరణ సమస్యను దాచిపెట్టి అభివృూఎద్ధి గురించి మాట్లాడటం కాన్సర్ వుండుకు ప్లాస్టర్ వేయడమే.... అది గాయాన్ని కనిపించనీయదు కానీ మాన్పించలేదు కదా..!

అది తెలంగాణ కావొచ్చు, ఆంధ్రా కావొచ్చు, కేంద్రం కావొచ్చు... ఇలాంటి ప్రభుత్వాలన్నీ రైతును ఆత్మహత్య తప్ప గత్యంతరం లేని స్థితికి నెట్టి, వ్యవసాయాన్ని నిరుత్సాహపరచి భూమికి దూరం చేయడమే లక్ష్యంగా సాగుతున్నాయి. వివిధ శక్తుల స్వార్థ ప్రయోజనాల కోసం రకరకాల పద్ధతుల్లో భూఆక్రమణే ఏకైక అజెండాగా కదులుతున్నాయి. ఈ తెర వెనుక కుట్రల ఫలితమే నేటి రైతాంగ సంక్షోభం. కానీ అంతిమంగా ప్రజలే నిర్ణేతలన్న విషయాన్ని నేతలు గుర్తుంచుకోవాలి. "భూమి గుండ్రంగా ఉంది. తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరగడం వలన పగలు, రాత్ర ఏర్పడుతున్నాయి" అని చెప్పినందుకు శాస్త్రవేత్తలకు మరణదండన విధించిన చరిత్ర మన పాలకవర్గాలది. ఎందుకంటే భూమి తమ చుట్టూ తిరగాలనీ, తమ గుప్పిట్లో ఒదగాలని వారి కోరిక.. కానీ అది సాధ్యమా..?

# ఇదేనా సుపరిపాలన ?

ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తరప్రదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తరప్రదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలువుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# నిప్పుల కొలిమి

నాంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారింది. భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. నీళ్లు లేక జనం గొంతెండుతోంది. రోళ్లు పగులుతున్నాయి. భూపాలపల్లి జిల్లా చెల్పూరులో 50 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. ప్రజలు అతలాకుతలమవుతున్నారు. భద్రాద్రిలో భార్యభర్తలు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎండవేడిమిని తట్టుకోలేక సూర్యోద్రేకానికి భస్మీపటలమైంది. 1901 నుండి నేటి వరకు ఇంత ఘనం ఎండలు ఎప్పుడూ నమోదు కాలేదని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. సూర్యుడి ఉగ్రతాపానికి ఉష్ణోగ్రతలు పైకి ఎగబాకుతాయని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించారు. అయినా పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదు. నల్లగొండ జిల్లాలో రైతు సమగ్ర సర్వేకు వెళ్లిన ఏఈఓ వడదెబ్బ తాకి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృూఎతిచెందాడు. పెద్దపల్లి జిల్లాలో అంగన్‌వాడీ కార్యకర్త విధులు ముగించుకుని వస్తుండగా వడగాలి తగిలి జ్వరంతో మరణించింది. పొలంలో మంటలు ఆర్పేందుకు వెళ్ళిన ఇద్దరు రైతులు సజీవదహనమయ్యారు. తెలుగురాష్ట్రాలలో రోజుకు సగుటున 20మందికి పైగా సూర్యతాపానికి బలవుతున్నారు. సాధారణం కన్నా 5 డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగితే వడగాలులుగా గుర్తిస్తారు. 40 డిగ్రీల ఉష్ణోగ్రత దాటితే ప్రజలు వడదెబ్బకు గురవుతారు. ఆరోగ్యశాఖ తెలిపిన వివరాల ప్రకారం రాష్ట్రంలో 6384 మందికి వడదెబ్బ తగిలినట్టు ప్రకటించారు. 171 మంది చనిపోయినట్టు ప్రకటించారు. ఈ లెక్కలు ప్రభుత్వ ఆస్పత్రిలో నమోదైనవి మాత్రమే. ఇంకా ప్రయివేటు ఆస్పత్రులలో లెక్కలు తీసుకుంటే ఈ సంఖ్య పెరిగే అవకాశం ఉంది. గత నాలుగేండ్లలో వడదెబ్బకు దేశవ్యాపితంగా 4620 మంది చనిపోయారు. అందులో తెలుగు రాష్ట్రాల ప్రజలే 90శాతం పైగా ఉన్నారు. ఉమ్మడిరాష్ట్రంలో 4246 మంది వడదెబ్బకు చనిపోవడం ఆందోళన కలిగించింది. ఇందులో ఎక్కువమంది ఉపాధి కూలీలూ గొర్రెల కాపరులూ కావడం విచారకరం. ప్రభుత్వం ఉపాధి కార్మికులకు నీడ, నీళ్ళు ప్రాథమిక వైద్య సౌకర్యాల ఏర్పాటులో విఫలమైంది. ఫలితంగా పేదల మరణాలకు కారణమైంది. ఇప్పుడు తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా అందుకు భిన్నంగా ఏమీలేదు. రోజూ వివిధ శాఖల పనితీరుపై తీరికలేకుండా సమీక్షలు జరువుతున్న పాలకులు వడదెబ్బ మరణాలపై ఎందుకు సమీక్ష జరపడం లేదో ఆలోచించుకోవాలి. ఉపాధి పనులు జరుగుతున్న ప్రతిచోటా కూలీలు వడదెబ్బకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టాలి.

# ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కరువు

## – సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : లింగాల గ్రామంలో ఊర చెరువులో సుమారు 500 మంది పనిచేస్తున్నఉపాధి కూలీలు పనుల వద్ద టెంటు మంచినీళ్లు మెడికల్ కిట్టు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు గురువారం ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం మండల కార్యదర్శి రణపంగ కృష్ణ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెల కావటంతో 45 46 డిగ్రీలు ఉష్ణోగ్రతల్లో వ్యవసాయ కూలీలు పనిచేస్తుంటే అధికారులు మాత్రం ఆఫీసులకు పరిమితమై కూలీలను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తామన్నారు. ఎంతో పోరాడి సాధించుకున్నటువంటి ఉపాధి హామీ పనిని అధికారులు నిర్లక్ష్యం వలన కూలీలకు సంబర్ వేతనం ఇవ్వకుండా ఒకపక్క ఎండలు మండిపోతుంటే అధికారులు నిర్లక్ష్యంతో సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు వడదెబ్బ గురవై కూలీలు తీవ్ర ఇబ్బందులు పాలై హాస్పిటల్లో పొందుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరు ఎట్టినట్టుగా వ్యవహరిస్తామన్నారు తక్షణమే పనుల వద్ద టెంట్లు ఏర్పాటు చేయాలి మంచినీటి సమస్య అందించాలి అందుబాటులో మెడికల్ కిట్లు అందుబాటులో పెట్టాలి మంచి నీటి సమస్య గురించి ఫీల్డ్ అసిస్టెంట్ ని అడగ గ్రామపంచాయకారులు అందించాలి వారు అందించడం లేదని సమాధానం చెబుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించాలి.లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు ఇంజమూరి వెంకన్న, సుజాత, సుకన్య. సైదమ్మ, దీప, పద్మ, శాంత, విజయ, వెంకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసం అవుతున్న ఊట చెరువు

- ప్రభుత్వ సొమ్ము మట్టిపాలు...
- గగ్గోలు పెడుతున్న రైతన్నలు....
- బిఆర్ఎస్ నాయకుని నిర్వాకం....



చెరువు ఆనవాళ్లు కోల్పోతున్న దృశ్యం



ఊట చెరువును ధ్వంసం చేస్తున్న హిటాచి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రైతన్నల కోసం 30 ఏళ్ల కిందట కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో లక్షలాది రూపాయలతో వేసిన ఊట చెరువును ఒక బీఆర్ఎస్ నాయకుడికీ సంబంధించిన వ్యక్తులు ధ్వంసం చేశారు. దీంతో చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని తానేదార్ పల్లి గ్రామపంచాయతీలో పోసిగుండ్ల – చెవిటి కొండ గుట్టల మధ్య 656 సర్వేనెంబర్‌లో 30 సంవత్సరాల కిందట నిర్మించిన ఊటచేరువును గ్రామానికి చెందిన ఒక భూస్వామి దగ్గరుండి ధ్వంసం చేశారని చుట్టుపక్కల రైతులు గగోలు పెడుతున్నారు. 1994లో సుమారు 15 లక్షల రూపాయలతో ఒక ఊటకుంట(చెరువు)ను ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో నిర్మాణం చేశారు. ఈ కుంట వలన నాటి నుంచి నేటి వరకు దాని చుట్టుపక్కల ఉన్న సుమారు 150 ఎకరాల రైతులకు సేద్యం చేసుకోవడానికి ఈ కుంట ఉపయోగపడేది. 1994లో అప్పటి జడ్పిటిసి ముద్దం జంగయ్య ఆధ్వర్యంలో ఆ కుంట నిర్మాణం జరిగింది. ప్రస్తుతం ఆ కుంటను పెద్దపెద్ద హిటాచీలతో కట్టను ధ్వంసం చేసి రిపిట్ మెంట్ రాళ్లను గోతులు తీసి అందులో వేసి పూడ్చి వేస్తున్నారు. ఈ ఊట కుంటను ధ్వంసం చేసిన వ్యక్తి కుటుంబ సభ్యులు గత ప్రభుత్వం లో కీలక సభ్యులుగా ఉండటం వలన అతన్ని ఎదిరించడానికి రైతులు సాహసం చేయడం లేదు. లక్షలాది రూపాయల ప్రభుత్వ ధనంతో రైతుల సంక్షేమం కోసం నిర్మాణం చేపట్టిన ఊట కుంటను గత రెండు రోజులుగా దగ్గరుండి ధ్వంసం చేయడంతో ఆ ఊట కుంట పూర్తిగా ఆనవాళ్లు లేకుండా పోతుంది. ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుని రైతుల సంక్షేమార్గం తిరిగి పునర్నిర్మించాలని రైతుల కోరుతున్నారు.

# కండ్ల ముందు అక్రమాలు... కనబడట్లేదంటున్న అధికారులు....

- బండమీది చందుపట్ల గ్రామ ఉపాధి హామీ పనుల్లో భారీగా అక్రమాలు.....
- ఊరిలో ఉండని వ్యక్తులకు హాజర్లు వేయడం నగదు వసూళ్లు చేయడం....
- ఇతని అక్రమాలు తట్టుకోలేక ఇంటి ముందు ధర్నా చేసిన కూలీలు.....
- మస్టర్లలో కనబడుతున్న అవినీతి భాగోతం....
- పనికి హాజరు కాని వారికి ప్రత్యేక మస్టర్లు

చివ్వెంల, మేజర్‌న్యూస్ : ఉపాధిహామీ అధికారుల కండ్లకు అవినీతి అక్రమాలు కనపడట్లేదు... వేసవికాలంలో గ్రామాల్లోని పేద కుటుంబాలకు పని కల్పించి వారికి ఉపాధి దొరికేలా చూడాలని ఉద్దేశంతో పేద రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పని పెడుతున్నాయి... ఈ పనిని కొందరు ఫీల్డ్ అసిస్టెంట్లు ఆసరాగా చేసుకుని లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారు... పని చేసే వరకు పంగనామాలు పెట్టి అసలే పనికిరాని వారికి హాజరులు వేస్తూ వివాదాల్లో ఉంటున్నారు. వివరాల్లోకి వెళితే.... చివ్వెంల మండల పరిధిలోని బండమీది చందుపట్ల గ్రామంలో ఉపాధి కూలీలు దాదాపు 600 మందికి పైగా ఉన్నారు. అలాంటి గ్రామంలో ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్య రవి భారీ అక్రమాలకు అవినీతి పాల్పడుతున్నాడనే ఆరోపణలు వస్తున్నాయి. పనికి వచ్చే వారికి పని కల్పించకుండా రాని వారి కోసం ప్రత్యేకంగా మస్టర్‌లు తయారుచేసి తన ఇష్టం వచ్చిన ఫోటోలు దింపి ఉపాధి హామీ శాఖ ఆన్లైన్ లో వెబ్సైట్లో అప్లోడ్ చేసి పనికి రాని వారికి కూడా హాజర్లు వేస్తున్నారు. వేసవి కాలంలో 100రోజుల వరకు ఒక్కొక్కరికి హాజరులు వేస్తే వచ్చే నగదులో ఇతనికి 40శాతం చెల్లించేలా ముందే ఒప్పందం చేసుకొని హాజర్లు వేస్తున్నాడనే విమర్శలు లేకపోలేదు. తప్పు చేసిన వారిని వదిలి ఏ తప్పు చేయని, కనీసం రాత పూర్వక పిర్యాదు కూడా ఇవ్వకుండా ఎలాంటి అండ లేని కొందరు ఫీల్డ్ అసిస్టెంట్ లను మాత్రం కారణం లేకుండా బలి చేస్తూ ఇలాంటి వారికి ఉన్నతాధికారులు మద్దతు ఇస్తున్నారంటే మర్మమేమిటో ఇట్టే అర్థమవుతుంది.

***బండమీది చందుపట్లలో ఉపాధి హామీలో జరిగిన అక్రమాలు మచ్చుకు కొన్ని***

1...10502 కార్డు నెంబర్ గల వ్యక్తి నీటి ట్యాంకర్ హెల్పర్ గా పనిచేస్తూ ఉపాధి హామీ పనికి రాకున్నా అతనికి హాజరు వేస్తున్నాడు..

2..10503 కార్డు నెంబర్ గల హైదరాబాద్ లో నివాసం ఉండే దంపతులకు హాజర్లు...

3...10510 కార్డు నెంబర్ గల కార్డుదారురిడు పనికి వెళ్ళడం తెలియకున్న రోజు హాజరు

4..06.05.2024(సోమవారం)రోజున మస్టర్ నెం.2743 లో 10 మందికి హాజరు వేస్తే అందులో పనికి వచ్చింది ముగ్గురు మాత్రమే.

5..10356 కార్డుదారురాలు ఫీల్డ్ అసిస్టెంట్ తల్లి ఆమె ఇంట్లో నుండి బయటకి వెళ్లే పరిస్థితి లేదు అనారోగ్యం కారణంగా అయినప్పటికీ హాజరు వేస్తున్న వైనం...

6..11066 ఈ నెంబర్ గల కార్డుదారు గత 20 ఏళ్లుగా హుజూర్నగర్ లో నివాసం ఉంటుంది ఈమెకు మాత్రం ప్రతి సంవత్సరం వేసవికాలం ఉపాధి హామీ పనుల్లో నిత్యం హాజరు పడుతుంటది.

7..10691 కార్డుదారురాలు ఇంట్లో నుండి బయటకు వెళ్లలేని వృద్ధ మహిళకు, 10692లో ఇద్దరు (అనారోగ్యంతో బయటకు వెళ్లలేని తల్లి, అసలు పనికి వెళ్లని కూతురు), 10730 కార్డుదారురాలు ఇంట్లోనే ఉంటది పనికి వెళ్లని ఆమెకు హాజరు, 10870 ఇంట్లో ఉంటున్న కవల పిల్లల తల్లికి నిత్యం హాజరు...వీరి వరకు ఓ మస్టర్‌ను సృష్టించి వారికి హాజరు వేయడం వీరి వద్ద నుండి నగదు వసూలు చేసుకోవడమే సదరు ఫీల్డ్ అసిస్టెంట్‌కు పరిపాటిగా మారింది. ఇవే గాక ఇతని అక్రమాలపై విచారణ జరిపితే మరిన్ని బయటపడే అవకాశం లేక పోలేదు.

8...2739 మస్టర్ నెంబర్ ఈనెల 2వ తేదీన 10 మందికి హాజర్లు వేసిందు...అసలు ఇందులో ఎవరు కూడా పనికి వెళ్లేవారు లేకపోవడం విశేషం. గొడవ అనంతరం ప్రస్తుతం వీరి హాజర్లు నిలిపివేసిందు.

10..ఇతను రోజూ వారీగా వేసే హాజర్లకు సంబంధించిన ప్రతి మస్టర్లో ఫోటో ఒకరివి, హాజర్లు మరొకరివి కావడం విశేషం...

***దాదాపు ఇతని సంపాదన వేసవికాలం ముగిసే వరకు దాదాపు లక్షల్లో ఉంటుందని సమాచారం.***

***ఇతని అక్రమాలు తట్టుకోలేక ఇంటి ముందు ధర్నా..***

కొన్నేళ్లుగా ఇతడు చేస్తున్న అక్రమాలకు అరాచకాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది... పనికి వచ్చే వారికి పని కల్పించకపోవడం రానివారికి హాజరులు వేయడం ఇలాంటి అక్రమాలను చూసి తట్టుకోలేని గ్రామస్తులు ఫీల్డ్ అసిస్టెంట్ ని ముందు మధ్యాహ్నం ఎండలో గంటన్నరకు పైగా ఈనెల 3వ తేదీన ధర్నాకు దిగారు.. అనంతరం గ్రామపంచాయతీ కార్యదర్శి చలమయ్య, ఏపీ నాగయ్య, టీఏ ఉదయ శ్రీ సంఘటన స్థలాన్ని చేరుకొని కూలీలకు న్యాయం చేస్తామని చెప్పడం, అతనిపై చర్యలు తీసుకుంటామని చెప్పడంతో ఆందోళన నిర్మించారు.

***అమమ్యాలు ఇస్తే నో చర్యలు... ఇవ్వకుంటే వెంటనే చర్యలు...***

కొందరు ఫీల్డ్ అసిస్టెంట్‌ల పై వెంటనే స్పందించి వారు తప్పు చేయకుండా తప్పుగా చూపించి ఉన్నత అధికారులకు సైతం తప్పుడు సమాచారం అందించి వెంటనే సస్పెండ్ చేసే అధికారులకు భారీగా అవినీతి జరిగితే మాత్రం ఏమీ పట్టనట్లు ఉండడం గనుక రహస్యం దాగుందని అభిప్రాయపడుతున్నారు. ఉపాధి హామీ శాఖలో పనిచేసే అధికారులకు అమన్యాలు ఇచ్చి ఎంత సంపాదించుకున్న ఆక్రమంగా ఏమి అనరని వినికిడి ఎలాంటి సపోర్ట్ లేకుండా అండ లేని ఫీల్డ్ అసిస్టెంట్లను మాత్రం హుటాహుటిన గ్రామాలకు వెళ్లడం వెంటనే వారిపై చర్యలు తీసుకోవడం వారి మానసికంగా ఇబ్బంది పెట్టడం ఉపాధి హామీ అధికారులకు మాత్రమే చెల్లిందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.











# పోలింగ్ కేంద్రాలలో పగడ్బందీగా సిసి కెమెరాలు ఏర్పాటు



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఈనెల 13న నిర్వహించే పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలలో పగడ్బందీగా సీసీ కెమెరాలను మండల అధికారుల పర్య వేక్షణలో బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిబ్బంది తగిన జాగ్రత్తలు వహించా లని, ఓటర్లకు తగిన సౌకర్యాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, ఎస్సై జూకురు సైదులు, ఎంపీఓ శశికళ, ఆర్ఐ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి శర్మ, పోలింగ్ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# అమావాస్య సందర్భంగా అన్నదానం

## ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని స్థానిక రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్ తెలిపారు. ప్రతి అమావాస్యకి దాతల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రతి అమావాస్యకి సుమారు 200 మందికి భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రవీణ్ శర్మ, గోపి, పోల అశోక్, రాచమల్ల మంజు, కృష్ణయ్య తదితరులు ఉన్నారు. బుధవారం అమావాస్య సందర్భంగా చామల విట్టల్ రెడ్డి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

# మండుటెండలో ఉపాధి పనులు ఇబ్బందుల్లో కూలీలు

నడిగూడెం, మేజర్‌న్యూస్ : మండటెండలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న వారికి కనీస సౌకర్యాం ఫస్ట్ ఎయిడ్ కిడ్స్ ఏర్పాటు చేయకపోవడంతో ఉపాధి కూలీలు మండిపడుతున్నారు. ఉపాధి కూలీలు పనిచేస్తున్న చోట నిలువ నీడ లేక తాగేందుకు మంచినీరు లేక అలమటిస్తున్నామని తెలిపారు. మండలంలోని బృందావనపురం గ్రామంలో వారం రోజులుగా సుమారు 200 మంది ఉపాధి కూలీలు చెరువు పూడికతీత పనులు చేస్తున్నారని మండుటెండలో చేస్తున్న వారికి అధికారులు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో ఎండ వేడిమి నుండి తట్టుకునేందుకు తాటాకులు అడ్డుపెట్టుకొని ఎండ నుండి సేద తీరుతున్నామన్నారు. ఉపాధి కూలీలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి కనీస సౌకర్యాలైన టెంటు, మంచినీటి సౌకర్యం కల్పించాలని గ్రామానికి చెందిన కొంతమంది యువకులు మండల అధికారుల దృష్టికి తీసుకుపోయిన అధికారుల స్పందించడం లేదని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో రోజుకు 200 మందికి పని కల్పించాలని ప్రభుత్వ ఆదేశించినప్పటికీ క్షేత్రస్థాయిలో అది అమలు జరగడం లేదన్నారు. కొద్దిమందికి మాత్రమే పనులు కల్పిస్తున్నారని అది కూడా ఇంత వరకు కొంత మందికి బిల్లులు మంజూరు కాకపోవటంతో ఎంతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. కొన్ని గ్రామాలలో ఉపాధి కూలీలు బిల్లులు పొందాలంటే పోస్ట్ ఆఫీస్ లలో పాన్ కార్డు, ఆదార్ కార్డు తీసుకురావాలని లింకు పెడుతున్నారని కూలీల ఆరోపిస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ నేతల దిష్టిబొమ్మలు దగ్ధం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : హిందూ దేవుళ్ళపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో బుధవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అద్దంకి దయాకర్‌ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడిన వారు వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండలం శాఖ అధ్యక్షులు కటకం తుకారాం, గోసంరక్ష ప్రముక్ బల్ల దుర్వాసులు, జిల్లా పురోహిత అధ్యక్షులు రుద్ర పాండురంగ శాస్త్రి, మండల కన్వీనర్ బడుగు శివ, అధ్యక్షులు చిట్టి మల్ల ప్రవీణ్, చెక్క విష్ణు, ఎలగందుల నరసింహ, తుమ్మ లక్ష్మీనారాయణ, భోగా యాదగిరి, కృష్ణ, బడుగు శ్రీకాంత్, నాగేష్, చిట్టిమల్ల రాంప్రసాద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన మాజీ ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి, నాయకులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆలేరు నియో జకవర్గ వ్యా ప్తంగా ఎన్‌డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం ఆలేరు నియోజక వర్గంలోని 8 మండలాల్లో కేక్ కట్టింగ్‌లతో పాటు పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. సతీసమేతంగా యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి పాదాల వద్ద బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గొంగిడి దంపతులను గజమాలతో సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వివిధ మండలాల బీఆర్ఎస్ శ్రేణులు గొంగిడి మహేందర్ రెడ్డిని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీలు తోటకూరి అనురాధ, పల్లా వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, రాష్ట్ర నేత సుదగాని హరిశంకర్ గౌడ్, నాయకులు కర్రె వెంకటయ్య, గడ్డమీద రవీందర్ గౌడ్, ఆరె యాదగిరి గౌడ్, మారెడ్డి కొండల్ రెడ్డి, వంటేరు సురేష్ రెడ్డి, మిట్ట వెంకటయ్య గౌడ్, అంకం నరసింహ, పాపట్ల నరహరి, కౌడె మహేందర్, గవ్వల నర్సింహులు, మొగిలిపాక రమేష్, మేడబోయిన కాటంరాజు, తాళ్లపల్లి నాగరాజు, పేరబోయిన సత్యనారాయణ, బీమగాని నర్సింహా



గౌడ్, మాటూరి బాలయ్య గౌడ్, కొన్యాల నర్సింహారెడ్డి, గుణగంటి బాబురావు గౌడ్, బండ బాలనిద్దలు, ఎండీ యాకుబ్, పాల్గొన్నారు.



# ఈనెల 16వ తేదిన జరుగు జల్సాను విజయవంతం చేయాలి



భువనగిరి మేజర్‌న్యూస్ః భువనగిరి పట్టణంలోని గంజ్ మసీద్‌లో అమీన్ మైమన్ ఆద్వర్యంలో ఈనెల 16వ తేదిన జరుగు జల్సాను విజయవంతం చేయాలని కోరారు. అందుకు సంబందించిన పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ సందర్భంగా ముఖ్య అతిదిగా ముఫ్తి ఆహేమద్ రాజా పాల్గోని మాటలాడుతు ప్రజలను చైతన్యం చేయడం, ప్రజల పట్ల మరియు దేవుని పట్ల ప్రభోదం చేయబడుతుందని తెల్పారు. ఈ కార్యక్రమములో రహేమత్అలీ సలీం బియాబాని, నసీర్ రాజా, అయ్యూబ్ బియబాని, జలీల్ తదితరులు పాల్గోన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

## రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః గత రెండు రోజుల నుండి కురిసి అకాల వర్షాల వలన పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కరువుతో అల్లాడుతున్న రైతులకు అకాల వర్షం తీవ్ర నష్ట చేకూర్చిందని ఆవేధన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు కల్లాలలో తడిసి ఉన్న ప్రతి ధాన్యాపు గింజను వేగవంతంగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తేమ కారణంగా ధాన్యం తూకం నిర్లక్ష్యం చేయకూడదని అన్నారు. తూకంలో సరైన పద్దతి పాటించి ధాన్యాన్ని తరలించేందుకు లారీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. తూకం అయిన ప్రతి గింజను త్వరిత గతిన మిల్లులకు తరలించాలని సూచించారు. ధాన్యం తూకం వేగవంతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అరణ్యాం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ ః అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృాఎతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృాఎద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం. మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే.. ఆదిమానవుల నివాసం అరణ్యమే. అరణ్యాల్ని దాటుకొని ప్రయాణించే క్రమాన.

# మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానించిన ఈటల క్షమాపణ చెప్పాలి

● మల్కాజిగిరి పార్లమెంట్ ఓటర్లు విజ్ఞులు, మేధావులు ● డబ్బులు, మద్యానికి లొంగుతారని బిజెపి అభ్యర్థి ఈటల మాట్లాడడం దురదృష్టకరం ● కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి విజయం తథ్యం ● మల్కాజ్ గిరిలో ఈటల ఓటమి ఖాయం ● కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లను అవమానపరిచిన బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ మల్కాజ్ గిరి పార్లమెంట్ ఓటర్లకు క్షమాపణ చెప్పాలని కూకట్ పల్లి మున్సిపాలిటీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి డిమాండ్ చేశారు. మల్కాజ్ గిరి ఓటర్లు డబ్బులు, మద్యం తీసుకుని ఓట్లు వేస్తారని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లు విజ్ఞులు మేధావులని, వారికి వెంటనే ఈటెల రాజేందర్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పట్నం సునీత మహేందర్ రెడ్డి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సేవలందించారు. అసలు నిజంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి పక్కా లోకల్ అన్నారు. రాజేందర్.. 2001 నుంచి 2021 వరకు ఇరవైఏళ్లు కేసీఆర్ తో కలిసి తెలంగాణను విధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. మీకు పంపకాల్లో పంచాయితీతో విడిపోయారు తప్ప ప్రజల కోసం కాదు.. 2021లో వరదలు వచ్చి ఈ ప్రాంతం ముంపుకు గురైతే ఆనాడు ఈటెల పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి ఏనాడైనా మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోకి కు వచ్చావా..? నువ్ ఏం చేశావని.. ఏం తెచ్చావని మల్కాజిగిరి ప్రజలను ఓటు అడుగుతాన్నావన్నారు. మల్కాజిగిరి ప్రజలను ఓటు అడిగే హక్కు నీకు లేదు.. రాజేందర్, కేసీఆర్ వేర్వేరు కాదు.. నాణానికి బొమ్మా బొరుసు లాంటి వారు.. కేసీఆర్ కాళేశ్వరం పేరుతో దోచుకుంటుంటే ఆర్థిక మంత్రిగా నిధులు విడుదల చేసింది నువ్వు కాదా అని ప్రశ్నించారు.. కరోనా సమయంలో మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావు కోట్లాది రూపాయలు వెనకేసుకుంటుంటే.. వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఉన్నది ఈటల రాజేందర్ కాదా అని ప్రశ్నించారు. నువ్వే కదా దొంగలకు సద్దులు మోసింది అని ఆరోపించారు.. అప్పుడే మర్చిపోయావా? హైదరాబాద్ చుట్టు భూములను దోచుకుంటుంటే.. చూస్తూ ఊరుకుంది నువ్వు కాదా? కేసీఆర్ అవినీతిపై ఈటెల ఏనాడైనా అమిత్ షా, మోదీకి పిర్యాదు చేశారా అని ప్రశ్నించారు. ఈటెల, కేసీఆర్ ది పగలు కుస్తీ.. చీకట్లో దోస్తీ..ఈటలకు పదవి, పరపతి తప్ప..తెలంగాణ ప్రజల సంక్షేమం పట్టదు..రిజర్వేషన్లు రద్దు చేసే బీజేపీ వైపు ఉంటారో... ఎస్సీ,ఎస్టీ,బీసీల వైపు ఉంటారో రాజేందర్ తేల్చుకోవాలన్నారు. అంగీ మార్చినా, రంగు మార్చినా.. ఎన్ని వేషాలు వేసినా రాజేందర్ ను ప్రజలు నమ్మరు అని అన్నారు..మోదీ తెలంగాణకు ఇచ్చిందేం లేదు.. గాడిద గుడ్డు తప్ప..మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీతక్కను లక్ష ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపిస్తారని శేరి సతీష్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంపై కఠిన చర్యలు తీసుకుంటాం : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : నిర్మాణ సంస్థ నిర్లక్ష్యంతో, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేపట్టడం వల్లనే ఈ ప్రమాదం చోటు చేసుకుందని అభం శుభం తెలియని వలస కూలీలు బలి అయ్యారని, ఇలాంటి నిర్మాణ సంస్థపై కఠిన చర్యలు తీసుకుంటామని నర్సారెడ్డి భూపతిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీ లో నిర్మాణంలో ఉన్న భవనం ప్రహరీ గోడ కూలి పక్కనే ఉన్న కార్మికులు నివసిస్తున్న రేకుల షెడ్స్ పై పడి 7 మంది మృాఎతి చెందిన విషయం తెలుసుకుని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బండ్రు శోభారాణి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, ట్పీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిలు దిగ్భాంత్రి చెంది తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంఘటన స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ బిల్డర్ నిర్లక్షం, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేపట్టడం వల్లనే ప్రమాదం జరిగిందని తెలిపారు. మృాఎతులకు, క్షతగాత్రులకు పరిహారం వచ్చేలా కృాఎషి చేసి, బిల్డర్ పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యం : కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : పార్లమెంటు ఎన్నికల్లో కా ంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డి గెలిస్తేనే అభివృాఎద్ధి సాధ్యం అవుతుందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశై లం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ సన్నాహక సమావేశం గాజులరామారంలోని సిటీ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, ఏఐసిసి అబ్జర్వర్, తమిళనాడు ఎంపీ సిన్నమలై జ్యోతి మణి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సిరెడ్డి భూపతిరెడ్డి, టిపిసిసి కోఆర్డినేటర్ శోభారాణిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డి గెలుపు కోసం బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త పనిచేయాలని సూచిం చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుండి లక్ష మెజారిటీ ఇచ్చి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ ంలో కాంగ్రెస్ నాయకులు, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి లు జోత్స్నా శివారెడ్డి, సొంఠి రెడ్డి పున్నారెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, సీనియర్ నేతలు బొడ్డు వెంకటేశ్వర్ రావ్, దమ్మని శ్రవణ్ కుమార్, గుంజ శ్రీనివాస్, బండి శ్రీనివాస్ గౌడ్, జహంగీర్ భాయ్, బొబ్బ రంగా రావ్, దుర్గా రావ్, చాంద్ పాషా, సంజీవ రెడ్డి, రషీద్ బేగ్, డివిజన్ అధ్యక్షులు, ఇంచార్జులు, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిదులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్

అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః బి.ఆర్.ఎస్.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ బుధవారం గోషామహల్ నియోజకవర్గంలోని గన్‌ఫౌండ్రి, బొగ్గులకుంట,ర్సరీ బాగ్, జగన్నాథ్ బాడా, వేస్లీ బాగ్, కందస్వామిలైన్ గుజరాతి గల్లీ, గడి ఖానా, హనుమాన్ టెక్డీ,జగన్నాథ్ బాడాలలో విస్తృతంగా పార్టీ నేతలతో,కార్యకర్తలతోక ల్సి ఎన్నికల ప్రచారం నిర్వహించి,జనం కోసం నేను అనే నినాదంతో ప్రజల్లోకివెళ్ళి వారిని తమ పార్టీ అండగా ఉంటుందని గడ్డం శ్రీనివాస్ యాదవ్ తగిన హామీ ఇచ్చారు. బి.ఆర్.ఎస్. పార్టీకి ఓటువేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గోవులకు గడ్డిని తిలపించిన భజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః అమావాస్యను పురస్కరించుకుని బుధవారం గోశాలల్లో బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో గోవులకు గో గ్రాసంను తినిపించి,ప్రత్యేకంగా గోవులను పూజించారు. ఈ సందర్భంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు మాట్లాడుతూ గోమాతలో 33 కోట్ల దేవతలు కొలువై ఉన్నారని,గో సేవకు మించినది ఏదిలేదని ఆయన చెప్పారు. గో సంరక్షణకు అందరు నడుంబిగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సేనా నేతలు వినయ్ తివారి,ఏర్రం శ్రీనివాస్,సునీల్ అగర్వాల్, నరేష్, రాజరామ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## మే,13వ తేదిన జరిగే ఎన్నికల్లో ఓటర్లు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి-లాలాజీకే బల్‌రాం.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కుకు ఎంతో విలువ ఉందని, అట్టి ఓటు హక్కును ఓటర్లు తప్పని సరిగ్గా పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని,మే,13వ తేదిన రాష్ట్రంలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో ఓటర్లందరు తమ ఓటు హక్కును పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఓటు విలువకు పెద్దపీటం వేయాలని భారతీయ జన సంఘ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు లాలాజీకే బల్‌రాం ఓటర్లను కోరారు. బుధవారం గోషామహల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లాలాజీకే బల్‌రాం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఓటుకు పెద్ద స్థానం కల్పించబడిందని, ఓటుతోనే తమకు కావల్సిన వాటిని పొందవచ్చన్నారు. ఓటర్లు తమకు నచ్చిన పార్టీని, మంచి అభ్యర్థులకు ఓటువేసి,ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. అవినీతి, లంచగొండితనంకు అడ్డుకట్ట వేయాలంటే తమ చేతిలో ఓటు అనే వజ్రాయుధంను పూర్తిగా ఏన్నికల్లో సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చార్మినార్ నియోజకవర్గంలో ఓటర్లకు స్లిప్పులు అందజేసి ఓటు హక్కును వినియోగించుకోవాలి-కె. వెంకటేష్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రతి ఓటరు తమ ఓటు హక్కును తప్పని సరిగ్గా వినియోగించు కోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,చార్మినార్ నియోజకవర్గం పార్టీ మాజీ ఇన్‌ఛార్జ్ కె. వేంకటేష్ అన్నారు. బుధవారం చార్మినార్ నియోజకవర్గంలో బూత్ లెవల్ ఆఫీసర్లతోకల్సి ఇంటింటికి వెళ్ళి ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. లాల్ దర్వాజాలో నివసిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేత కె. వేంకటేష్ ఇంటికి బి.ఎల్.ఓ. వినోద్‌కుమార్ వచ్చి ఓటర్ స్లిప్పులను అందజేశారు. అనంతరం వేంకటేష్ మాట్లాడుతూ బూత్ లెవల్ ఆఫీసర్లు నియోజకవర్గంలోని ప్రతి ఇంటికివెళ్ళి ఓటర్ స్లిప్పునలు తప్పని సరిగ్గా అందజేయాలన్నారు. 18ఏళ్లు నిండిన యువతి,యువకులందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతో వారి కుటుంబ సభ్యులకు,ఇతరులకు ఓటు వేసి ఓటు హక్కు విలువను కాపాడాలన్నారు.

## అసదుద్దీన్ ఓవైసికి మద్దతుగా లంగర్‌హౌజ్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జ్, మేజర్ న్యూస్ః హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మజ్లీస్ పార్టీ అభ్యర్థి అసదుద్దీన్ ఓవైసీకి మద్ధతుగా కార్వాన్ ఏమ్మెల్యే బుధవారం కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్ వెూహియుద్దీన్‌తోకల్సి నియోజకవర్గం లంగర్‌హౌజ్ డివిజన్‌లోని దవాసాజ్ సలీమ్ బ్యాంగిల్స షాప్, లంగర్‌హౌజ్, కాళిదాస్‌పురా, హరిదాస్ పురా, రాందాస్ పురా తదితర బస్తీల్లో బస్తీల్లో పాదయాత్రచేసి ఏన్నికల ప్రచారం నిర్వహించి, ఓటర్లనుకల్సి పతంగ్ గుర్తుకే ఓటువేసి ఎం.పి.గా మరోసారు అసదుద్దీన్ ఓవైసీని గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు.

## విద్యావంతులు ప్రజాస్వామ్య పరిరక్షణకై కాంగ్రెస్ పక్షాన నిలవాలి : సీఎం రేవంత్ రెడ్డి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: దేశంలో ప్రస్తుతం నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల్లో లౌకిక, ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడు కునేం దుకు మత సామరస్య పరిరక్షణ కొరకు విద్యా వంతులు- మేధావులు క్రియా శీల పాత్ర పోషించి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఇంజనీర్ ఇన్ చీఫ్ పంచాయితీ రాజ్ ఎం ఏ కరీం,రిటైర్డ్ అధికారులు,స్వచ్ఛంద సంస్థల నాయకులు, న్యాయవాదులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం పాటుపడిన మహాత్మగాంధితో పాటు దేశాన్ని ఆర్థిక రంగంలో ముందుకు నడిపించిన మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ నుంచి మన్మోహన్ సింగ్ వరకు కొనసాగిన కాంగ్రెస్ ప్రధానులు దేశ ప్రగతికి, ప్రజలు సుభిక్షంగా ఉండడానికి ఎన్నో ప్రణాళికలు రచించి దేశాన్ని ముందుకు తీసుకెళ్లారు. దేశంలో సుపరిపాలన కొరకు సోనియాగాంధీ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం సమాచార హక్కు చట్టం తో పాటూ, లోక్ పాల్ చట్టం,పోక్సో చట్టం, గృహ హింసా చట్టం,వయో వృద్ధుల సంక్షేమ చట్టం, జాతీయ ఉపాధి హామీ పథకం , విద్యా హక్కు చట్టం లాంటి చట్టాలను ప్రజలకు అందించి, ప్రజల హక్కులను కాపాడారు. ప్రస్తుత పరిస్థితులలో పై చట్టాలు నిర్వీర్యం అవుతున్నాయి. కావున సుపరిపాలన కొరకు, పై చట్టాలను రక్షించటానికి మేధావులు,విద్యావంతులు, , క్రియాశీలక పాత్ర పోషించి దేశంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలు, ఐదు న్యాయ సూత్రాలు దేశంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి లక్ష్యంగా రాహుల్ గాంధీ ఈ పథకాలు రూపొందించారు. ఈ ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు,కుల మతాలకతీతంగా తమ అమూల్యమైన ఓటు వేసి దేశ ప్రధానిగా రాహుల్ గాంధీని చేయాలన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తాయని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా తరలివచ్చి కాంగ్రెస్ పక్షాన నిలబడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించండి



కాప్రా,మేజర్ న్యూస్. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మాజీ శాసన సభ్యులు మైనంపల్లి హన్మంతరావులు కోరారు. మంగళవారం చర్లపల్లిలో నిర్వహించిన పారిశ్రామిక వేత్తల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మైనంపల్లి హన్మంతరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వస్తే పారిశ్రామిక వేత్తల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సమాఖ్య అధ్యక్షులు గోవింద్ రెడ్డి, చైర్మన్ రోషిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, స్థానిక కార్పోరేటర్ బోంతు శ్రీదేవి, మాజీ కార్పోరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, నాయకులు సీతారాంరెడ్డి,రాఘవరెడ్డి, ప్రసాద్,సురేందర్ రెడ్డి, పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

## తెలుగు కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నగరంలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల (సాయంత్రం) లో వివిధ తెలుగు కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 1965లో ప్రారంభమైన ఈ కళాశాలలో తెలుగు భాషా సాహిత్యాలలో పిడిసి( ప్రీ డిగ్రీ) కోర్సు, బిఎ లాంగ్వేజెస్ ,ఎమ్ఏ లాంగ్వేజెస్ కోర్సులు నడుస్తున్నాయి. ఈ కోర్సులు చదివిన వారు తెలుగు పండితులుగా, కళాశాలలు ,విశ్వవిద్యాలయాల అధ్యాపకులుగా, అధికారులుగా, పాత్రికేయులుగా స్థిరపడ్డారు. పదో తరగతి ఉత్తీర్ణులైన వారు రెండేళ్ల పీడీసీ కోర్సు కు అర్హులు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు బిఏ లాంగ్వేజెస్ లో డిగ్రీ ఆన్లైన్ సిస్టం (ౡ) ద్వారా ప్రవేశం పొందవచ్చు. తెలుగు ద్వితీయ భాషగా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు ఎమ్మే లాంగ్వేజెస్ కు అర్హులు. పూర్తి వివరాల కోసం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ సిల్మా నాయక్ ( 941 0 8 51 1 4/ 9 0 3 2 8 1 2 9 7 1) నెంబర్లకు ఫోన్ లో సంప్రదించవచ్చునని కళాశాల కరస్పాండెంట్, పరిషత్తు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె చెన్నయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ కు మద్దతు తెలిపిన తెలంగాణ తొలి తరం ఉద్యమకారులు

### రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు అడ్వకేట్, ప్రొ. నునుమాస స్వామి ప్రకటన



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం పెన్షన్లను, ఇంటి స్థలాలను ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో తెలంగాణ తొలి ఉద్యమకారులు ఓటు వేసి అండగా నిలుస్తారని తెలంగాణ పోరాట యోధుల సంఘం (టి యం డి ఎఫ్) నేతలు ప్రకటించారు. బుధవారం బషీర్బాగ్ , ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారులు ఎల పాటి రామిరెడ్డి, బాల బోయిన సోమయ్య ,కోమటిరెడ్డి మోహన్ రెడ్డి, చందుల కృష్ణమూర్తి ,సి మురళీధర్లతో కలిసి సంఘం అధ్యక్షుడు , హైకోర్టు అడ్వకేట్ ,ప్రొ. నునుమాస స్వామి మాట్లాడారు.. గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తొలి ఉద్యమకారులకు అన్యాయం చేశాడని ఆరోపించారు. తమకు న్యాయం చేయకపోగా నకిలీ ఉద్యమకారులను సృష్టించి పదవులు ,అవార్డులు ఇచ్చి గౌరవించాడని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం కూడా తమను ఢిల్లీ చుట్టూ తిప్పుకొని చివరకు చేతులెత్తేసిందని తెలిపారు. దీంతో తాము 2018లో హైకోర్టులో పిటిషన్ వేసి 2023లో పెన్షన్ ఆర్డర్ సాధించామన్నారు. ఉత్తరాఖండ్, ఝార్ఖండ్ ప్రభుత్వాలు అక్కడి ఉద్యమకారులకు పెన్షన్లు ఇస్తున్నప్పటికీ, తెలంగాణ లో ఉద్యమకారులకు ఇవ్వకపోవడం అన్యాయమని కోర్టు వ్యాఖ్యానించిందని చెప్పారు. ఐదు దశాబ్దాల తెలంగాణ రాష్ట్ర సాధన సుదీర్ఘ పోరాటంలో పాల్గొన్న తొలి తరం పోరాట యోధుల్లో అమరులైన వారు, వికలాంగులు, బ్రతికున్న ఉద్యమకారులకు ఇప్పటికీ అన్యాయం జరుగుతూనే ఉందని వివరించారు. తాము ఈ విషయంపై నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా పాలనలో తమనుండి దరఖాస్తులను స్వీకరించిందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు పెన్షన్ తో పాటు ఇంటి స్థలాలు మంజూరు చేయబోతున్నామని హామీ ఇచ్చినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా తొలితరం ఉద్యమకారులు దాదాపుగా 16000 మంది ఉన్నామని పేర్కొన్నారు. కనుక తామంతా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థులను తమ ఓట్లతో, ప్రచారంతో గెలిపిస్తామని ప్రకటించారు.

## పోస్టల్ బ్యాలెట్స్‌లో బిజెపిదే హవా : కొండా విశ్వేశ్వర్ రెడ్డి





హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల సైతం భారతీయ జనతా పార్టీకి మద్దతు పలుకుతున్నారు అన్నారు బిజెపి చేవెళ్ల నియోజకవర్గం అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. బుధవారం ఉదయం మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం స్థానిక సిర్వార్ యాదయ్య ప్లే గ్రౌండ్ లో వాకర్స్ తో కలిసి భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలపాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ లో 95% మంది భారతీయ జనతా పార్టీకి ఓటు వేశారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వం మంచి స్కీంలను అందించిందని ఆయన గుర్తు చేశారు. ఇదే హవా మే 13న జరగనున్న పోలింగ్‌లోను స్పష్టమవుతుందని ఆయన చెప్పారు. ప్రత్యర్థి పార్టీలు నరేంద్ర మోడీ ముందు నిలవలేక పోతున్నాయని, అందుకని వ్యక్తిగత విమర్శలు తప్పుడు వీడియోలతో ప్రజలను కన్ ఫ్యూజ్ చేస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. తన ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి తనను వ్యక్తిగతంగా దూషించడం ద్వారా ఆయనకు ఓటమి భయం తెలియజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అందెల శ్రీరాములు, బిజెపి ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలోనూ ఉత్తరాది ఫలితాలు : రాజస్థాన్ సీఎం



హైదరాబాద్, మేజర్ న్యూస్ :ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం తో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ ప్రభంజనం కొనసాగుతుందన్నారు రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ. బుధవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని సెలబ్రిటి కన్వేన్షన్, గగన్ పహాడ్ లో చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో 'ప్రవాసి సమ్మేళన్' పేరిట నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి, మహేశ్వరం, రాజేంద్రనగర్ నియోజకవర్గాల పరిధిలో నివసించే ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు, వ్యాపారులు, ఉద్యోగులతో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా భజన్ లాల్ శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెల్చుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చేవెళ్ల నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాజస్థాన్లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిందని అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలంగాణలోనూ అలాంటి పరిస్థితులే కనిపిస్తున్నాయని చెప్పారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం హిందూ ధర్మ పరిరక్షణ కోసం తీసుకున్న చర్యలతో ఇవాళ దేశం సుభిక్షంగా ఉందని సీఎం భజన్ లాల్ శర్మ చెప్పారు. మోడీ తీసుకున్నటువంటి విప్లవాత్మకమైన ఆర్థిక విధానాలతో దేశం అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు.హైదరాబాద్ అభివృద్ధిలో మీరంతా భాగస్వాములు.. కొండా హైదరాబాద్ అభివృద్ధిలో ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజల భాగస్వామ్యం ఎంతో ఉందన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. 'ప్రవాసి సమ్మేళన్'లో భాగంగా ఆయన మాట్లాడుతూ తన గెలువు కోసం తరలి వచ్చిన రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల నుండి ఇక్కడికి వచ్చి తెలంగాణ సంస్కృతిలో భాగమై భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. తమ పెట్టుబడులు, వ్యాపారాలతో తెలంగాణ యువతకు ఉపాధి కల్పించడంలోనూ వారి పాత్ర ఉందన్నారు. నరేంద్ర మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు ఇవాళ గ్రామ గ్రామానికి చేరాయని, వాటిని ప్రత్యక్షంగా అందుకుంటున్న లక్షలాది మంది ప్రజలు నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రిని చేయడానికి సిద్ధంగా ఉన్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కు చెందిన మాజీ రాజ్యసభ సభ్యుడు చీఫ్ విప్ నారాయణ్ లాల్ పంచారియా, రాజస్థాన్ లోని అహోర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఛగన్ సింగ్ రాజ్పుతోహి, చేవెళ్ల పార్లమెంట్ కు చెందిన బిజెపి ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ నాయకుడు దానం నాగేంద్ర ని గెలిపించాలి : మురళి గౌడ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ నియోజకవర్గం శ్రీకృష్ణ నగర్ లో జుబ్లీహిల్స్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే గుర్రం మురళి గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి ప్రచారం చేసి సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి, బిసి నాయకుడు ప్రజల నాయకుడు దానం నాగేంద్ర అని పేర్కొన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ను గెలిపించాలని ప్రజలను కోరారు. ముఖ్యంగా గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల తో ప్రజలు సంతోషంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు ఉచితబస్ వల్ల చాలా సంతోషంగా ఉన్నారని మురళి గౌడ్ కి మహిళలు తెలియజేశారు. ఇతర సంక్షేమ పథకాలు కూడా తమకు అందుతున్నాయని అన్నారు. కనుక సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేంద్ర ని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి అధిక మెజారిటీ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి హాంథం మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే హామీ అందరి ప్రభుత్వం అలాగే మైనారిటీలకి అధిక ప్రాధాన్యత ఇచ్చే పార్టీ అని అన్నారు. అలాగే ఇంకా రెండు, మూడు రోజుల్లో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్లో కలవబోతున్నారని ఈ పాదయాత్ర సందర్భంగా జి. మురళి గౌడ్ మీడియాకు తెలియజేశారు. కార్యక్రమంలో యూసఫ్ గూడా , జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకుల, ఎండి హాంథం, చంద్ర మౌళి, వినోద్ కుమార్, కె.రమేష్, చీటీ బాబు, శ్రీనివాస్ గౌడ్, ఇంతియాజ్ అలీ, కనకదుర్గ ఇంకా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్‌కు పరిచయం లేని చామల...!

- ఢిల్లీ లీడర్లకే పరిచయం... గల్లీ లీడర్లకు తెలియదు
- బిఆర్ఎస్ అభ్యర్థిది అదే పరిస్థితి
- రోజు రోజు మారుతున్న రాజకీయ పరిణామాలు
- భువనగిరిలో 'త్రిముఖ' పోటీ...?
- మరో రెండు రోజుల్లో ముగియనున్న ప్రచారం




**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

భువనగిరి లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ నుండి పోటీ చేసిన చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఆ నియోజకవర్గ ప్రజలకు పెద్దగా తెలియదు. అలాంటప్పుడు ఆయన గెలుపు ఏలా సాధ్యమవుతుంది ? అని రాజకీయ మేధావులు పేర్కొంటున్నారు. ఏఐసిసి నాయకులకు పరిచయం తప్ప భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రజాప్రతినిధులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు చామల పెద్దగా తెలిసిన వ్యక్తి కాడని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారానికి మరో మూడు రోజుల సమయం ఉండడంతో అన్ని పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలో ఉందని భువనగిరి స్థానాన్ని కోమటిరెడ్డి బ్రదర్స్ గెలిపిస్తారనే ధీమాతో చామల కిరణ్ కుమార్ రెడ్డి ధీమాతో ఉన్నారు. కాని కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో తమకు తెలియదని నియోజకవర్గంలో ప్రజలు గుసగుసలాడుతున్నారు. గత ఎన్నికల్లో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పటికీ పార్లమెంట్ స్థానాలకు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి అయిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఎంపీగా గెలిపించారు. ఈ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడం కష్టమేనని కార్యకర్తలే బాహాటంగా పేర్కొంటున్నారు. భువనగిరి లోక్‌సభ పరిధిలో బిజేపి, బిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల పరిస్థితి ఒకేతీరుగా ఉంది. భారీ మెజార్టీతో పలానా పార్టీ అభ్యర్థి గెలుపొందుతారనే ధీమా కనిపించడం లేదు. ముఖ్యంగా కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌లు ఇద్దరు పార్లమెంటరీ నియోజకవర్గానికి పరిచయం లేని వ్యక్తులే. అందుకు ప్రజలు సైతం స్థానికులకు ఓటేయ్యాలా ? లేదా బీజేపి అభ్యర్థి బీసీ నేత డా॥ బూర నర్సయ్య గౌడ్ ఆ నియోజకవర్గ పరిధిలో అందరికి సుపరిచితుడు కావడం విశేషం. కాంగ్రెస్ అభ్యర్థికి ప్రచారంలో మొదట్లో చూపెట్టిన ఆసక్తి ప్రస్తుతం కనిపించడం లేదు. ప్రచారం గడువు మరో మూడు రోజులే ఉండడంతో గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల అభ్యర్థులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థికి పట్టం కడతారో చెప్పలేని పరిస్థితి నెలకొంది. నియోజకవర్గానికి పరిచయం లేని వ్యక్తులను గెలిపిస్తే రాబోయే రోజుల్లో ప్రజలు ఇబ్బందులు పడే అవకాశం లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. కమలం పాగా వేసేందుకు వ్యూహాత్మక రచనలతో ముందుకు సాగుతుంది. కాంగ్రెస్ మాత్రం భువనగిరి, నల్గొండ సిట్టింగ్ స్థానాలను దక్కించుకుంటామనే ధీమాతో ఒంటెద్దు పోకడ వ్యవహారం కనిపిస్తుంది. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు 6 గ్యారెంటీలను ప్రకటించి అమలు చేయలేకపోయిందని బిజేపి, బిఆర్ఎస్ పార్టీల నేతలు విమర్శలు చేస్తున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 స్థానాలకు గాను 10 అసెంబ్లీ స్థానాల్లో బిఆర్ఎస్ గెలుపొందిన విషయం తెలిసిందే. కేవలం రెండు స్థానాలకు పరిమితమైన సమయంలో కూడా ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కట్టకుండా నల్గొండ ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను ఎంపీ అభ్యర్థులుగా గెలిపించి పలువురిని ఆశ్చర్యపరిచిన విషయం అందరికీ తెలిసిందే. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ప్రజలు అసెంబ్లీ ఎన్నికలకు 12 స్థానాలకు గాను 11 స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించారు. ఒక్కస్థానంలో మాత్రమే బిఆర్ఎస్ గెలిచింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపిస్తారని మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పేర్కొంటున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ప్రజలే తమ గోడును వెల్లబోసుకుంటున్నారని తిరిగి బిఆర్ఎస్‌ను గెలిపిస్తే కేంద్రంలో చక్రం తిప్పే అవకాశం వస్తుందని పేర్కొంటున్నారు. కమలం నాయకులు దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అందుకు ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండలోని రెండు పార్లమెంట్ స్థానాలకు ప్రజలకు బ్రహ్మరథం పడుతున్నారని మోడీ నాయకత్వాన్ని గెలిపిస్తేనే దేశం సుభిక్షంగా ఉంటుందని బిజెపి నాయకులు పేర్కొంటున్నారు. ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ అమిత్‌షా, మోడీలపై అసత్య ఆరోపణలతో యూట్యూబ్‌లలో పేర్కొంటున్నారని దీని పరిణామం తీవ్రంగా ఉంటుందని రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి పేర్కొంటున్నారు. రెండు పార్లమెంట్ స్థానాల్లో కాంగ్రెస్ నాయకులు గెలుపొందుతామనే ధీమాతో ఒంటెద్దు పోకడలను వ్యవహరిస్తుందని కాంగ్రెస్ కింది స్థాయి నాయకులు పేర్కొంటుండటం విశేషం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల హామీలను నేటి వరకు నెరవేర్చలేదని ఆచరణకు సాధ్యం కాని హామీలతో గద్దెనెక్కారన్నారు. ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ ప్రచారంలో వెనుకబడిందని చెప్పవచ్చు. శాసనసభ్యులు లేకపోవడం కొంత నిరుత్సాహానికి గురవుతున్నప్పటికీ కాంగ్రెస్ మీద ఉన్న వ్యతిరేకతతో గెలుపొందుతామనే ధీమాతో బిఆర్ఎస్ అధినాయకత్వం ఉంది. ఇప్పటికైనా ప్రజలు మోసపూరిత వాగ్దానాలకు గురైన వారు ఈసారి కమలం అభ్యర్థులను గెలిపిస్తారనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీలో కూడా పాత నాయకత్వాన్ని కలుపుకోని పోవడంలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు ఏ పార్టీని ఆదరిస్తారో వేచి చూడాల్సిందే...

## పార్లమెంటు ఎలక్షన్‌లో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలి

### కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించిన చండూరు పోలీస్ సిబ్బంది



చండూర్, మేజర్‌న్యూస్ : పార్లమెంట్ ఎలక్షన్ ప్రజలు నిర్భయంగా తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని నల్గొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో భాగంగా బుధవారం రోజు చండూరు పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంకు నుండి కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించడం జరిగింది. మండలంలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లు ఉన్నటువంటి కొండాపురం, పుల్లెంల గ్రామాలలో కూడా కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించడం జరిగినది. ఇట్టి కవాతులో చండూరు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య, చండూరు ఎస్ఐ ఉప్పు సురేష్, సిబ్బంది పాల్గొనడం జరిగినది.

**మునగాల :** శాంతి భద్రతల కోసమే కేంద్ర బలగాల కవాతు నిర్వహించినట్లు మునగాల సిఐ రామకృష్ణా రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణిల్లో ఎన్నికల సంధర్భంగా కవాతు నిర్వహించారు. ఎన్నికల్లో ఉద్దేశ పూర్వకంగా అల్లర్లు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. శాంతియుతంగా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

మునగాల ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మునగాల ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మండలం లోని నరసింహులగూడేం లో పోలీసు కళాజాత బృందాలు సైబార్ నేరాలు,ఎన్నికల్లో శాంతిభద్రతల పై నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. ఇంటర్ నెట్ ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. లింక్‌లు ఓపెన్ చేసి మోస పోవద్దాన్నారు.ఓటిపి లు చెప్పి మోస పోవదన్నారు. సైబర్ మోసాలకు గురైనవారు 1930 నంబర్ కు సంప్రదించాలన్నారు. వేదింపులకు గురైన వారు 100 కు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ శివ కోటేశ్వరావు,కళా బృందం ఇంచార్జి యల్లయ్య, గోపి, కృష్ణ గురులింగం ఉన్నారు.


## రైతులు ఎవరు అధైర్య పడవద్దు

### - ప్రభుత్వ విప్ ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దఇబ్బం దులు పడకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసిపోవడం చాలా బాధాకరమన్నారు. బుధ వారం ఉదయం యాదాద్రి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఫోన్ చేసి మాట్లాడారు.మిల్లర్లు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని, లారీలను కేంద్రాలకు పంపించి వడ్లు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ధైర్యం నింపి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆదేశించారు.

## పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశం



భువనగిరి మేజర్‌న్యూస్ః ఉదయం 11 గంటలకు భువనగిరి పట్టణంలో యాదాద్రిభువనగిరి పద్మశాలి సంఘం అత్యవసర సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశం జిల్లా అధ్యక్షుల అనుమతితో జరుగుతుంది. ఈ సమావేశంలో తిర్మానాలపై చర్చించడం జరుగుతుంది. సకాలంలొ అందురు హజరు కావాలని కోరారు.

## ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆద్వర్యంలో అర్థిక సహాయం

### - ఇంజ నరేష్



భువనగిరి(రాజపేట) మేజర్‌న్యూస్ః మండల పరిదిలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పేంట(గడ్డమీది)లక్ష్మి అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఇంజ నర్సయ్య ఫౌండేషన్ ఆద్వర్యంలో రూ॥5వేలను ఇంజ నరేష్ అందించారు. ఈ కార్యక్రమములో కాంగ్రేస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ ఆద్యక్షులు కాకల్ల శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఇంజ శ్రీరాములు, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు, పేంట అంజనేయులు,సేంట సిద్దులు, సుధాకర్ పాల్గోన్నారు.

## ఉర్సు ఉత్సవాలలో పాల్గోన్న జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు బాబా

భువనగిరి, మేజర్‌న్యూస్ ః మహబూబ్‌పేట గ్రామములో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల సందర్బంగా యాదాద్రిభువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు షానూర్ బాబా పాల్గోని ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంన్నట్టు తెల్పారు. ఈ కార్యక్రమములో దర్గా ముత్తవల్లి మొహమ్మద్ అబ్దుల్ కరీం ఖాద్రీ,మస్తాన్ వలీ,యాకూబి,అజీజ్,చాన్ తదితరులు పాల్గోన్నారు.